# స్త్రీద్వేషి లేక హీరో వీరాంజనేయులు కథ

"ఆడదాన్ని ప్రేమించకు.... ప్రేమించినా పెళ్లిచేసుకోకు.... చేసుకున్నా సంసారం చేయబోకు.... ఈ మూడు సూత్రాలూ బ్రహ్మచారుల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న వీరాంజనేయులు (పూర్తి పేరు తోకల సూర్యచంద్ర హరిహర బ్రహ్మనంద వీరాంజనేయ వరప్రసాద్) గారు దేశోద్ధరణకి కంకణం కట్టుకొన్న తొలిరోజుల్లో శెలవిచ్చినవి.

సదరు వీరాంజనేయులు పుట్టినప్పటినుంచీకూడా స్త్రీ ద్వేషి అనే చెప్పాలి. తల్లి చిన్నతనంలోనే కన్నుమూసింది. ఆడదిక్కులేని ఆయింట్లో మూడో సంతానమే మన హీరో వీరాంజనేయులు. తండ్రి బడిపంతులు పెద్దవాడు హైస్కూల్లో చదువుతున్నాడు. రెండోవాడు పాలుపట్టి (బజారులో తండ్రి కొనితెచ్చిన పాలడబ్బాలు సుమాండీ) మన హీరోగారిని తయారు చేశాడు.

ఐదోయేడు ప్రవేశించేనాటికే మన హీరోగారు పలకా బలపం చేత పట్టుకొని బడికి బయలుదేరాడు. ఆ రోజుల్లోనే ప్రక్కింటివాళ్ళమ్మాయి సునంద సరదాపడి ఆడుకోవటానికివస్తే "ఇదిగో అమ్మాయ్.... నువ్వాడపిల్లవి: నేన్నీతో ఆడను పో...." అంటూ ఆ అమ్మాయిని దూరంగా నెట్టేసి మగపిల్లాడినని నిరూపించుకొన్నాడు వీరాంజనేయులు.

ఐదో తరగతి పుస్తకంలో ఆడపిల్లల బొమ్మలకు మీసాలు పెట్టి గౌనుల్ని లాగూలుగా దిద్ది మగబొమ్మలుగా మార్చివేశేసేవాడు. అప్పుడప్పుడు తండ్రి కోప్పడితే జానపద చిత్రాల్లోని బాలవీరుడులాగా నిర్లక్ష్యంగా చూసేవాడు.

అటువంటి వాతావరణంలో పెరిగిన వీరాంజనేయులు పెద్దవాళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళై వదినలు కాపురానికి వచ్చేసరికే వేరే యింట్లోకి మకాం మార్చాడు. అప్పటికే తండ్రిచచ్చిపోవటం, అన్నలిద్దరూ పెళ్ళిళ్ళు చేసుకోవటానికి పూనుకోవటం వీరాంజనేయులి విచారానికి కారణా లయ్యాయి. ఆ విచారంతోనే వదినల ముఖాలు చూడకుండానే తన భాగం పంచుకొని వేరైపోయాడు.

తిరువీథుల
జగన్మోహనరావు
"శ్రీసుధ"



కాలేజీలో చదివేటప్పుడుకూడా కో-ఎడ్యుకేషన్ లేనిదాంట్లోనే చేరాడు. ఆ రోజుల్లో ఒకసారి శకుంతల కధ చదివాడు. తపోనిష్ఠలో వున్న విశ్వామిత్రుణ్ని వలపులలో ముంచి తపోభంగం చేసిన మేనక మీద మన హీరోగారికి చెప్పలేనంత కోపం వచ్చింది. "మహానుభావా. అంత గొప్పవాడివి నువ్వుకూడా ఆఫ్టరాల్ ఒక్క స్త్రీ మాయలోపడి తపోభంగం చేసుకున్నావా" అంటూ తన సానుభూతిని ప్రకటించాడు.

కాలేజీ చదువు పూర్తయి ఉద్యోగంలో స్థిరపడ్డాక కూడా మన హీరో విరాంజనేయుడు బ్రహ్మచారిగానే నిలిచిపోయాడు. అన్నలిద్దరూ పెళ్ళిచేసుకోమని ఎన్నోవిధాలుగా చెప్పినప్పటికీ కొండలాంటి మన హీరోగారి మనసు కరగలేదు.

బ్రహ్మచర్యంలో ఎంతో సుఖముంది. "సంసారం మహాసాగరం" అని పెద్దలు చెప్పినట్లు సంసారికి అన్నీ బాధలే ... పెళ్ళాన్ని గురించీ పిల్లల్ని గురించీ ఇంట్లో మంచీ చెడూ గురించీ ఎప్పుడూ ఏవేవో ఆలోచనలే: పాపం: సంసారికి ఒక క్షణమైనా తీరిగ్గా కూర్చొని ఊపిరి పీల్చుకోవ

టాని'కూడా అవకాశముండదుకదా'

వంటాడికి పాలడబ్బా ఐపోయింది.... పెద్దమ్మాయికి బట్టలు కుట్టించాలి....చిన్న దానికి వంట్లో బాగోలేదు....ఇంట్లోబియ్యం నిండుకున్నాయి.... నాకు బొత్తిగా చీర లేదు . అబ్బబ్బబ్బ....యిలా వుంటుంది సంసారుల గోల....వాళ్ళకి అడుగడుగునా సమస్యలే....

ఏదో మంచి పిక్చర్ వచ్చిందికదా వెళదామనుకుంటే "ఏమండీ నేనుకూడా వస్తానండీ:" అంటూ శ్రీమతిగారు తయా రౌతుంది....శ్రీ వారికి చిరాకు... ఏదైనా మంచి నవల చదువుకుందామని తెచ్చి ఇంట్లో పడేస్తే ఏసిసింద్రీగాడో కసిగా కాయితాలన్నీ చించిపారేస్తాడు. దానికి తోడు కొన్ని కాయిరాలు శ్రీమతిగారి సిఫార్సుతో అగ్నిప్రవేశం [పొయ్యిలోకి] చేస్తాయి

ఇంటికి వచ్చిన పెద్దవాళ్ళతో మాట్లాడు తూంటే మధ్య మధ్య పిల్లల గోల .... ఆ గోలమధ్య యింటావిడగారి పొలికేకలు.... ఇక చూడండి.... వచ్చినవాళ్ళు ఆముదం తాగిన ముఖాలుపెట్టి అర్ధాకలితో (వాళ్ళ ఉపన్యాస ప్రవాహానికి అడ్డుకట్ట పడటంతో) నిరాశగా లేచిపోతారు.

ఎక్కడికైనా పిక్నిక్కు పోదామని తయారైతే "మేం వస్తాం నాన్నా! మేం వస్తాం!" అంటూ చిందులు త్రొక్కుతారు చిచ్చరపిడుగులు....ఇక శ్రీమతిగారి సంగతి సరేసరి....

వచ్చే జీతం కాస్తా తారీఖుల్ని నిల బెట్టి తాను తప్పించుకు పోగా నెల చివరికి కన్పించిన వాడినల్లా కాకాపట్టి అప్పుల కోసం చేతులు చాచటం....ఛీ....ఛీ....ఛీ ....అడుక్కునే వాళ్ళకన్నా హీనం.

మంచి మంచి జోక్సు చదివి నవ్వుకో వాలంటే యింటావిడ కెక్కడ కోపం వస్తుందోనని భయం....క్లాసుగా క్లబ్బుకు వెళ్ళి కాలక్షేపం చేయటానికి సంసారులకి అన్నీ అడ్డంకులే....

అదీగాక పెళ్ళి కాకముందు వంటపట్టి నట్లు చదువు పెళ్ళయిన తర్వాత తన్నుకు చచ్చినా వంటపడుతుందా? అందుకే బ్రతికి బాగుపడదలచుకున్న వాడెవడూ చూస్తూ చూస్తూ సంసార సాగరంలో దూకడు.... అఫ్ కోర్స్....కొంతమంది అజ్ఞానులు దూకుతుంటా రనుకోండి....

ఈ విధంగా తన బుర్రలో సుడులు తిరుగుతున్న భావాలకి మన హీరో వీరాంజ నేయులుగారు దాసుడై పోయాడు.

ప్రతి రోజూ ఆఫీసుకు వెళ్ళే సమయా నికి సీతాకోక చిలకల్లాగా కాలేజీ గరల్సు దివ్యదర్శన మిచ్చి మన హీరోగారికి నేత్రోత్సవం చేస్తున్నారు కదా అనేది వేరే విషయం. అందమైన ఆడపిల్లల్ని చూసినప్పుడు తన మనసు కొంచెం చలించినట్లనిపించేది మన హీరోగారికి. వెంటనే షర్టు గుండీలు రెండూడదీసి "ఏయ్ హార్టూ! నీకేమైనా బుద్ధుందా?లేదా? ఎందుకలా అందమైన అమ్మాయిలని చూసి సిళ్లుకారి పోతావ్? ఇంకోసారి గనక ఈలాగే చేశావంటే నీ డొక్కచించి డోలు కట్టేస్తాను .... టేక్ కేర్ ... " అంటూ వీరాంజనేయులు హార్టుని నువ్వి కూతలెయ్యక పోలేదు. అప్పుడేమో ఆ హార్టు తెలుగు సినిమాలో హీరోయిన్ లాగా కడవలు కడవలు కన్నీళ్లు కారుస్తూ తప్పంతా తనదే కాదనీ కళ్లు తాము చేసిన




ఫలితములను చూడండి, బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి, అప్పుడు చూడండి, బట్టలు ఎంత తెల్లగా, కళ్లు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!
దానికయ్యే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బాల్చీకి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.




® టినోపాల్ జె.ఆర్. గైగీ ఎస్.ఎ., బాల్
స్విట్జర్లెండ్‌వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగీ లిమిటెడ్,
పి.ఒ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.

Shilpi HPMA 12A/70 Tel

తప్పుని తన మీద రుద్దుతున్నాయనీ వాపో తుంది. ఆ వెంట మన హీరోగారు కళ్ళకి కూడా ఒక వార్నింగ్ యిచ్చేవాడు. తక్షణం కళ్ళు కళ్ళు తిరిగి పడిపోయినంత పనిచేసి ఆ దిక్కు చూట్టమే మానేస్తాయి.

• • •

వీరాంజనేయులు పని చేసే ఆఫీసు లోనే సుజాత అనే లేడీ టైపిస్టు పని చేస్తున్నది. ఆఫీసులో అందరికళ్ళూ సుజాత మీదే....మన హీరోగారిని కూడా తొందర పడి ఆ లిస్టులో వేసుకునేరు సుమాండీ!

లీజర్ టైములో కాఫీ హోటల్లో కూర్చున్నప్పుడు కూడా వాళ్ళ సంభాషణ సుజాత అందచందాల ప్రశంసతోనే ప్రారంభమయ్యేది.

సుజాత తెలుగు సినిమాల్లోని కె.ఆర్. విజయ లాగా వుంటుందని, సుబ్బారావు వాదన.

కాదు....హిందీ ఫిల్ములోని షర్మిలా టాకూర్ లాగా వుంటుందని రాంబాబు వాదన.

"ఏడిశారు వెధవలు....ఎప్పుడూ అమ్మాయిలని గురించే వీళ్ళ ఆలోచనలు.... వీళ్ళకి నిజంగా బుద్ధిలేదు....బుద్ధే గనక వుంటే యిటువంటి చెత్త టాపిక్కు మీద చర్చ పెట్టుకుంటారా?" వీరాంజనేయులు మనసులో అనుకున్నాడు.

ఆ రోజు శ్యాంసుందర్ తను కలసి మాట్లాడుకుంటూ ఆఫీసునుంచివెళ్తున్నారు ఒకచోట సినీతారల క్యాలెండర్లు, మంచి మంచి సీనరీలుగల క్యాలెండర్లు ఫుట్ పాత్‌కు పైనపెట్టి అమ్ముతున్నారు. శ్యాం సుందరే తన నక్కడికి బలవంతంగా లాక్కుపోయాడు. అర్ధ నగ్నంగా కన్పి స్తున్న ఓ క్యాలెండర్ కొన్నాడు. వెధవ కొంటే కొన్నాడు. దారి పొడుగునా ఆ క్యాలెండర్‌లోని సుందరిని గురించిన ప్రశంసే....బోర్ కొట్టించి తనకి.

ఆడపిల్లలన్నా, ఆడవాళ్ళ బొమ్మలన్నా ఈ ఫూల్స్ ఎందుకలా పడిఛస్తారో? తలచు కుంటూంటే పెదాల మీద చిరునవ్వు చిందులు తొక్కింది. వీరాంజనేయులి చిరునవ్వు పసికట్టాడు రాంబాబు.

"ఏం బ్రదర్! నవ్వుతున్నావ్.... నువ్వు చెప్పు....సుజాత కె. ఆర్. విజయ లాగా వుంటుందా షర్మిలా టాగూర్‌లాగా వుంటుందా?" అని అడిగాడు ఎవరి వాదన రైటో నిర్ణయం తేలక రాంబాబు.

"సారీ బ్రదర్! నాకా సినీ తారలను గురించి తెలీదు...." వీరాంజనేయులు చెప్పిన ఆ సమాధానం వాళ్ళకి నచ్చలేదు. అందులో నిజం కన్నా అబద్ధం పాళ్ళు ఎక్కువని వాళ్ళ కనుమానం. చెప్పి తీరాల్సిందేనని పట్టు పట్టారు.

మనహీరో వీరాంజనేయులికి నిలువెత్తు కోపం వచ్చేసింది. ఆ వెంటనే ఉగ్రరూపం ధరించినట్లుగా ఒకపోజుకొట్టి తనకుగల స్త్రీ ద్వేషాన్నంతా కలిపి ఓ లెక్చర్ దంచేశాడు. అది విని డంగైపోయిన సభదు ప్రేమోపాసకులు తాగుతున్న కాఫీలు సాంతం కాకుండానే వీరాంజనేయులి బిల్లు కూడా తామే చెల్లించి వచ్చిన శవాల్లా ఆఫీసుకి చేరుకున్నారు.

ఆ తర్వాత వీరాంజనేయులికి తన ఉపన్యాసశక్తిమీద చెప్పలేనంత అభిమానం పుట్టుకొచ్చి తనని తానే మెచ్చుకొని మురిసిపోయాడు. ఆ నాటి నుంచీ మనహీరో వీరాంజనేయులుగారి పేరు ఆఫీసంతా




రామప గజ్జియిత్యాది అంటురోగాలు వ్యాపించినట్లుగా గబగబా పాకిపోయింది.

ఒకనాడు మన హీరో ఆఫీసుకి అందరి కన్నా ముందు వచ్చాడు కరెక్టుగా టైముకు వచ్చే వీరాంజనేయులు ముందు రావటానికి కారణమేమిటో తెలీక ఆఫీసు ప్యూను వెంకన్న అమాంతం నోరువెళ్ళబెట్టాడు. వెంకన్న అప్పుడప్పుడూ అలా నోరువెళ్ళబెట్టటం ఈగలు దోమలు యిత్యాది చిన్న సైజు ప్రాణులు ఆ గుహలోనికి ప్రవేశించటానికి ప్రయత్నించబోవటం వీరాంజనేయులుకి తెలియనిదికాదు.... కానీ తనను చూసి అలా అయిపోయినందుకు మాత్రం నొచ్చుకొని సంగతేమిటో చల్లగా చెప్పాడు.

పాపం; వీరాంజనేయులు రూమ్ ఖాళీ చెయ్యాల్సిన అవసరం వచ్చిందట.... కారణం.... అందరి దృష్టిలో అది చిన్నదిగానే కనపడవచ్చు.... కానీ వీరాంజనేయులు దృష్టిలో మాత్రం అంతకుమించిన పెద్ద కారణం కన్పించదు.... ప్రక్కగదిలో ఆనాటి వరకూ సింగిల్‌గా వుంటున్నాయన తనలాగానే బ్రహ్మచారి అనుకున్నాడు. కానీ ఆ నిర్భాగ్యుడు (ఈరోజు అతని పెళ్ళాం, బిడ్డలు అని పిలవబడుతున్న రాక్షసి మూకతో) సిగ్గూ లజ్జా లేకుండా సాటి మగవాళ్ళందరికీ తలవొంచుకునే గతి పట్టించాడు.... లేకపోతే ఎప్పుడూ పెళ్ళాం కొంగుపట్టుకొని తిరుగుతాడా ఫూల్? వాడికసలు సెన్సేమన్నా వుందా? అదీగాక ఆ పిల్లల గోల.... అబ్బబ్బబ్బ.... యమలోకం అంతకంటే వేరేవుంటుందా? తన వంటి హీరో అది భరించగలడా? లేదు.... లేదు.... ఆరు నూరైనా (అఫ్‌కోర్స్.... అలా అవుతాయా అని మనం ఆలోచించ

పాడము) తను భరించలేడు....అందుకే అద్దెకిచ్చి నాయనతో ఈరోజే తాను రూమ్ ఖాళీచేస్తానని చెప్పేశాడు....

అందుకే వెంటనే తనకోరూమ్ కావాలి ... అద్దెసంగతి ఆలోచించాల్సిన పన్లేదు.... చుట్టుప్రక్కలెవరూ ఆడవాళ్లు లేకుంటే చాలు....

సరే వెంకన్న హీరోగారిని వెంటపెట్టుకొని గృహాన్వేషణకు బయలుదేరాడు. మన వీరాంజనేయులి అదృష్టం పండిందనే చెప్పాలి....బ్రహ్మాండమైనరూమ్.... అద్దె కూడా తక్కువే....అన్నిటినీమించి చుట్టుప్రక్కల ఆడవాళ్లున్నట్లు కన్పించలేదు.... మొదటినెల అద్దె అడ్వాన్సుగా ఇచ్చేశాడు.

ఇద్దరూ ఆఫీసుకి వస్తూంటే దారిలో సుజాత తగిలింది. ఆడవాసన ముందే పసిగట్టిన మన హీరో వీరాంజనేయులు తప్పుకుపోవాలనిచూశాడు కానీ సాధ్యంకాలేదు....

"ఏం వెంకన్నా! యిలా ఎక్కడనుంచొస్తున్నారు?" సుజాత అడిగింది. వెంకన్న రూమ్‌సంగతి చెప్పేశాడు. సుజాత చిరునవ్వు నవ్వుతూ "ఓహో! అలాగా....మంచిది....మంచిది....మన వీరాజంనేయులుగారు మాకు దగ్గరగా వస్తున్నారన్నమాట!" అంది కోరచూపులు చూస్తూ.

ఆ చిరునవ్వు తనకు పుండులావుంటే ఆ కోర చూలు కాపురం చల్లినట్లుగా వున్నాయ్ వీరాంజనేయులుకి. తన బాధంతా లోలోపలే దిగమింగుకొని సభ్యతకోసం "ఔనండీ!" అన్నాడు లేని నవ్వుచిందిస్తూ.

సుజాత, వెంకన్న. వీరాంజనేయులు ముగ్గురూ ఒకేసారి ఆఫీసులో అడుగుపెట్టటం చూసి ఆఫీసులో కొందరు కళ్ళు చిట్లించారు. ఇంకా కొందరు పళ్లికిలించారు. మరికొందరు మూతలు ముడుచుకున్నారు. వాళ్ల చేష్టలు చూసి మన హీరోగారికి వళ్ళుమండిన మాట నిజం....ఐనా తమాయించుకొని తన సీట్లోకి వెళ్ళి కూర్చున్నాడు.

ఆరోజు ఆదివారం. శలవుదినం కావటంవలన కొంచెం ఆలస్యంగా నిద్ర లేచి కాలకృత్యాలు ముగించుకొని హోటేల్ కెళ్ళి టిఫిన్ తీసుకొని వస్తూ వస్తూ కొత్త వీక్లీ కొనితెచ్చి రూమ్‌లో కూర్చొని చదువుకుంటున్నాడు వీరాంజనేయులు. దగ్గర్లో ఏదో ఆడపిల్ల నవ్వు విన్పించింది, రూమ్ అద్దెకిచ్చినాయన యింట్లో ఆడవాళ్లెవరూ ఉన్నట్లులేదు. ఒక కుర్రాడూ ముసలాయన మాత్రమే. ఈ రోజు అమ్మాయి గొంతు విన్పించటంతో అందులోనూ ఆ గొంతు తనకు సుపరిచితమైనట్లుగా తోచటంతో మన హీరోగారి చేతులు పుస్తకాన్ని మూసి వేసినై. మనసు ఆలోచించటం మొదలుపెట్టింది....ఎవరిదా గొంతు? అయినా ఎవరిదైతే తన కెందుకు? అలా వీల్లేదు....తను తెల్సుకోవాల్సిందే....ఆ(.... లేడీ టైపిస్టు సుజాతది కదూ! ఔను .... ఆ గొంతు తప్పకుండా సుజాతదే....

ఆరోజు వీరాంజనేయులి కళ్ళూ మనస్సూకూడా స్ట్రయికుచేయటం మొదలుపెట్టాయి. కాళ్ళుకూడా యిదే మంచి సమయమనుకొని తనని కిటికీ దగ్గిరిగా లాక్కుపోతున్నా యనిపించింది హీరో వీరాంజనేయులికి.

కిటికీచువ్వల సందులగుండా సుజాతను చూస్తున్నాడు హీరో వీరాంజనేయులు. హఠాత్తుగా సుజాత తనవంక చూడటం

చూసి హీరోగారు కాస్తా అమాంతం హీరోయిన్‌లాగా సిగ్గుపడిపోయి సుజాతకు కనుమరుగయ్యాడు.

మన హీరోగారికి అదృష్టమో దురదృష్టమో చెప్పలేంగానీ ఒకరోజున ఉన్నట్లుండి జ్వరం వచ్చింది. శలవు చీటీ రాసి యిల్లుగలాయన కొడుక్కిచ్చి ఆఫీసుకి పంపించాడు. ఆ మర్నాడు సాయంత్రం సుజాత తన రూమ్‌కి వచ్చింది. ఆమెను చూడగానే పాపం హీరోగారికి ముచ్చెమటలు పోశాయి. ఎంతో ఆప్యాయతతో పలకరించింది. ఆ పలుకులో పన్నీరు చిలకరించిందేమో? లేకపోతే మత్తుమందేమైనా కలిసిందేమో? అని మన హీరోగారి కనుమానం. అందుకే హార్టు టకటకమని కొట్టుకోసాగింది.

తనకి రూమ్ అద్దెకిచ్చినాయన సుజాతకు పెద్దయ్య వరసట. ఆయనగారి కిద్దరాడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు అనీ, ఇద్దరాడపిల్లలకీ, ఇద్దరు మగపిల్లలకీ పెళ్ళిళ్ళయిపోయాయనీ, అందరూ ఏవేవో ఉద్యోగాలు చేస్తున్నారనీ, ఆయనగారి భార్య పెద్దపిల్లకు వంట్లో బాగుండటం లేదని తెల్సి చూసిరావటానికి వెళ్ళిందనీ నిన్న ఆఫీసుకు శలవు చీటీ తీసుకువెళ్ళిన కుర్రాడే తండ్రికి వండిపెడుతున్నాడనీ సుజాత చెప్పింది. వీరాంజనేయులుగారి శలవుచీటీ చూసి తను చాలా విచారించాననికూడా చెప్పింది. అర్జంటు పనులవల్ల నిన్న రావటానికి కుదర్లేదనికూడా చెప్పింది.

అంతా విని మన హీరోగారికి సుజాత మీద కొంచెం అనురాగం కలిగింది. అదీ కాక జ్వరం పూర్తిగా నయమయ్యేదాకా సుజాత ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కూడా వీరాంజనేయుని రూమ్‌కి వచ్చి పరామర్శిస్తుండేది .... అప్పుడప్పుడు డాక్టర్‌గారిచ్చిన మందు గ్లాసులో పోసి తాగించేది.

కొద్దిరోజుల తర్వాత ఒకనాడు మన హీరో వీరాంజనేయులు, లేడీ టైపిస్టు సుజాత నవ్వుతూ పేలుతూ చేతులు కలుపుకొని భుజం భుజం రాసుకుంటూ రిజిస్ట్రార్ ఆఫీసునుంచి రావటం చూసిన శ్యాంసుందర్, రాంబాబు, సుబ్బారావు యిత్యాది ఆఫీసు స్టాఫంతా ఆశ్చర్యంతో ఒక్కసారిగా నోళ్ళు తెరిచారు. ఆ తెరిచిన నోళ్ళకి బ్రహ్మాండగా ఓ డిన్నరుపార్టీ యిచ్చి (శ్రీమతి సుజాతగారితో కలిసి సుమాండీ) మనహీరో వీరాంజనేయులుగారు మూతలు పడేటట్లు చేశారు. ●

---

● ఒక జిల్లాపరిషత్తు హైస్కూలు మేష్టారింట్లో దొంగలు పడ్డారు. తెల్లారి లేచేసరికి ఇంటినిండా కాగితాలు, కాంపొజిషను పుస్తకాలు చిందరవందరై ఉన్నాయి. "ఏమన్నా పోయాయేమో చూడండి" అని ఇరుగుపొరుగు వాళ్లు సలహా ఇచ్చారు. మేష్టారు ఇల్లంతా వెదుకుతుండగా డ్రాయరు సొరుగులో ఒక పదిరూపాయలనోటు దానికి గుచ్చిన ఒక కాగితం పెట్టి ఉన్నాయి కాగితం మీద ఇలా రాసి ఉంది. "నువ్వెలా బతుకుతున్నావో మాకర్థం కావడంలేదు."